ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ


టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, జనవరి 2 : జిల్లాలో ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్(టీఎన్జీవోస్) జనగామ యూనియన్ 2025 క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు టీఎన్జీవోలంతా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్వారం ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు రాజనర్స య్య, కోశాధికారి హఫీజ్, ఉపాధ్యక్షులు సంపత్ కు మార్, ఉప్పలయ్య, జ్యోతి, శ్రీధర్‌బాబు, పాషా, అరుణ, అబ్బాసాయిలు, నాగార్జున్, కృష్ణ, విష్ణు, అరుణ, నరేశ్, యుగంధర్, పరశురాములు, జనగామ పట్టణ అధ్యక్షుడు బందవరపు రాజేశ్, మహేశ్, రాజు, మహేందర్, శంకర్, యాదగిరి, రవి, చందర్, నర్సయ్య, శారద, సుమలత, జయాలు, పూర్ణిమ, అరుణ, స్వరూపారాణి, పూర్ణిమ, నాగార్జున పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అధికారులు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్, జడ్పీ సీఈవో మాధురీ షా, ఏఎస్పీ చేతన్ నితిన్, గెజిటెడ్, నాన్ గెజిటెడ్, రెనెన్యూ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సూచన మేరకు పుష్పగుచ్ఛాలకు బదులు ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ బుక్స్, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు, దుప్పట్లను తీసుకొచ్చి కలెక్టర్‌కు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, డీఏవో రామారావు నాయక్, డీఈవో రమేశ్, కలెక్టరేట్ ఏవో మన్సూరి, ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుతో బీఆర్ఎస్ సీనియర్ నేత సంపత్

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేత సంపత్

లింగాలఘన్‌పూర్, జనవరి 2 : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును గురువారం బీఆర్ఎస్ జనగామ జిల్లా నేత, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన ప్రతిపక్ష హోదాలో చేస్తున్న పోరాటంపై హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితక్క ఆధ్వర్యంలో పార్టీని అన్ని గ్రామాల్లో మరింత విస్తరింప జేస్తామన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బచ్చన్నపేట, జనవరి 2 : మండలంలోని పలు గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు శుక్రవారం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెక్కులు అందిస్తామని పేర్కొన్నారు. విషయాన్ని లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు తెలియజేయాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

రేపు లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు

జనగామ చౌరస్తా, జనవరి 2 : లూయి బ్రెయిలీ జయంతి వేడుకలను శనివారం జనగామ కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారి డీ ఫ్లోరెన్స్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు అంధులైన దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 124 మందికి జరిమానా

సుబేదారి, జనవరి 2 : హనుమకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 124 మంది వాహనదారులకు రూ.1,70,800 జరిమానా విధించినట్లు ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన మరో 11మందికి రూ.5,700 ఫైన్ విధించినట్లు చెప్పారు.

సీపీని కలిసిన జనగామ ఏఎస్పీ

సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏఎస్పీ పండరి చేతన్ నితిన్

సుబేదారి, జనవరి 2 : జనగామ డివిజన్ నూతన ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పండరి చేతన్ నితిన్ మర్యాదపూర్వకంగా గురువారం వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్‌ఝాను కలిశారు. హనుమకొండలోని సీపీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 2022 ఐపీఎస్ బ్యాచ్‌కి చెందిన చేతన్ నితిన్ ఏడాదిపాటు శిక్షణ పూర్తి చేసుకొని గ్రేహౌండ్స్‌లో పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐపీఎస్‌లను బుధవారం బదిలీ చేయగా, చేతన్ నితిన్ వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని జనగామ ఏఎస్పీగా నియామకమయ్యారు.

ఫ్లిప్‌కార్టు ఉద్యోగికి ఏసీ యూనిట్‌ను అందజేస్తున్న పోలీసులు

డెలివరీకి తీసుకెళ్తుండగా కింద పడిపోయిన ఏసీ యూనిట్

బాధితుడికి అందజేసిన పోలీసులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 2 : డెలివరీ చేయడానికి తీసుకెళ్తున్న ఏసీ యూనిట్ ట్రాలీ నుంచి కిందపడిపోగా దాన్ని పోలీసులు కనుగొని బాధితుడికి అందజేశారు. వివరాల్లోకి వెళితే.. ఆన్‌లైన్‌లో బుక్ చేసిన ఏసీ యూనిట్‌ను గురువారం వినియోగదారుడికి అందించేందుకు ఫ్లిప్‌కార్టు ఉద్యోగి ట్రాలీలో తరలిస్తుండగా అది కింద పడిపోయింది. దీంతో వెంటనే సదరు ఉద్యోగి 100కి ఫోన్ చేసి సమాచారం అందించాడు. దీంతో స్టేషన్ ఘన్‌పూర్ పోలీసులు స్పందించి, సుమారు రూ.40 వేల విలువైన ఏసీ యూనిట్ ఆచూకీ తెలుసుకుని బాధితుడికి అందజేశారు. ఫిర్యాదుకు వెంటనే స్పందించి ఏసీ యూనిట్‌ను అందించినందుకు ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. కార్యక్రమంలో సీఐ జీ వేణు, ఎస్సై రమేశ్, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రీబాయి జయంతి

జనగామ చౌరస్తా, జనవరి 2 : చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడంపై టీఎస్ యూటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పీ చంద్రశేఖర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల విద్య కోసం అనేక ఛీత్కారాలను ఎదుర్కొన్న భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, కనకయ్య, కృష్ణమూర్తి, నర్సింహులు, ఆగయ్య, ఉప్పలయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పరశురాములుకు శుభాకాంక్షలు తెలుపుతున్న క్లబ్ సభ్యులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 2 : లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ కన్నా పరశురాములు పుట్టినరోజు సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు అధ్యక్షతన డివిజన్ కేంద్రంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంర్భంగా కన్నా పరశురాములు మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. ఈ మేరకు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ పూర్వ జిల్లా గవర్నర్ కొత్తపల్లి జాన్ బన్ని, జిల్లా విస్తరణ విభాగం కోఆర్డినేటర్ పుట్ట హరికిషన్ రెడ్డి, జిల్లా సభ్యులు అల్లాడి ప్రభాకర్ రావు, గుండేటి సంపత్, గన్ను రమేశ్, క్లబ్ పూర్వ అధ్యక్షుడు ఆమంచ మధుసూదన్, గోలి శ్రీనివాస్, క్లబ్ కార్యదర్శి విజయ్, కోశాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఇల్లందుల రాజేందర్

పెండింగ్ డీఏ వెంటనే చెల్లించాలి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 2 : పెండింగ్‌లో ఉన్న 18 నెలల డీఏను వెంటనే చెల్లించాలని రైల్వే మజ్దూర్ యూనియన్ ఇంజినీరింగ్ కాజీపేట బ్రాంచ్ కార్యదర్శి ఇల్లందుల రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్‌లో యూనియన్ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికులపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నదన్నారు. రైల్వే కార్మికులకు పూర్తిగా ఓల్డ్ పెన్షన్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు భాస్కర్, బాలరాజు, శ్రీనివాస్ నాయక్, చిలుక శ్రీను, పి.శ్రీను, గడ్డమీది కుమార్, రమేశ్, భూక్యా యాదగిరి, రాజుకుమార్ పాల్గొన్నారు.

ఆరు నెలల్లో మల్కాపూర్‌కు గోదావరి జలాలు

గ్రామస్తులతో ముఖాముఖిలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు, జనవరి 2 : ఆరు నెలల్లో మల్కాపూర్ గ్రామానికి గోదావరి జలాలు తీసుకువస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని మల్కాపూర్‌లో అభివృద్ధిపై గ్రామస్తులతో గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేకు గ్రామస్తులు, స్థానిక నాయకులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 30ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నానన్నారు. నూతన సంవత్సరంలో మొదటి కార్యక్రమం మల్కాపూర్ గ్రామస్తులతోనే నిర్వహిస్తున్నానని, ఇది శుభ సూచకమన్నారు. మల్కాపూర్ గొప్ప రాజకీయ చైతన్యం కలిగిన గ్రామమని అన్నారు. ముఖాముఖి కార్యక్రమంలో గ్రామస్తులు తెలిపిన 12 ప్రధాన సమస్యల్లో ఆరింటిని ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మల్లన్న గండి నుంచి మల్కాపూర్ గ్రామానికి వచ్చే వానకాలంలోగా గోదావరి జలాలు తీసుకొస్తామన్నారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పీహెచ్‌సీ 24గంటలు పని చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మహిళా కమ్యూనిటీ హాల్ పనులను ఎంపీ నిధులతో పూర్తి చేస్తానన్నారు. వెయ్యి మీటర్ల సీసీ రోడ్డు ఒకేసారి వేయలేమని, ఈ ఏడాది 500 మీటర్లు వేస్తామని చెప్పారు. గ్రామానికి 100 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. రైతులకు సంక్రాతి లోగా రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. ఈ నెలలోనే వ్యవసాయ కూలీలకు రూ.6వేల ఆర్థికసాయం కూడా ఇస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ పూల్యాల నారాయణరెడ్డి, ఎడ్లవెల్లి మల్లారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, పసుల వెంకటేశ్, గుర్రాల వెంకట్‌రెడ్డి, ఊరడి సతీశ్, నామాల మల్లేశ్, మామిడాల లింగారెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, పొన్నం శ్రీనివాస్, యంతి షకీల్ పాల్గొన్నారు.

ఆదివాసీ ఎరుకల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

అభివాదం చేస్తున్న ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు

బచ్చన్నపేట, జనవరి 2 : ఏకలవ్య కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నూతన పాలక మండలి ఏర్పాటు చేసి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సాయిలు హాజరై మాట్లాడారు. కార్పొరేషన్‌కు ఎరుకల హక్కుల పోరాట సమితి నుంచి చైర్మన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సంఘం 27 ఏళ్లుగా సామాజిక న్యాయం, గౌరవం, ఎరుకల ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం పనిచేస్తున్నదన్నారు. తమ కులానికి ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యం ఇవ్వాలని, ల్యాండ్ పర్చేజ్ పథకంలో భూమిలేని నిరుపేదలకు మూడెకరాలు ఇవ్వాలని కోరారు. పందుల పెంపకానికి 20 గుంటల భూమితో పాటు, షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలన్నారు. కుల వృత్తులు కోల్పోయి, వలసలు పోయిన కుటుంబాలకు రూ.10 లక్షల సబ్సిడీ రుణాలు అందించాలన్నారు. కార్యక్రమంలో కూరాకుల రవి, మానపాటి నర్సింహులు, బొలుగుల యాదగిరి, కూరాకుల సుభాష్, ప్రభాకర్, మంగయ్య, చంద్రయ్య, తమ్మయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కొడకండ్ల, జనవరి 2 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని రేగుల గ్రామంలో జరిగింది. ఎస్సై రాజు కథనం ప్రకారం.. మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం కోమటిరెడ్డి తండాకు చెందిన బానోత్ సుమన్(27) కారులో తన స్వగ్రామం నుంచి గురువారం హైదరాబాద్‌కు బయలుదేరాడు. మార్గమధ్యంలో రేగుల గ్రామం వద్ద చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. సుమన్ తండ్రి దేవోజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

వర్ధన్నపేట(రాయపర్తి), జనవరి 2 : ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు కథనం ప్రకారం.. మండలంలోని దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న మేకల సదయ్య బైక్‌పై వర్ధన్నపేట నుంచి దమ్మన్నపేటకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో దమ్మన్నపేట వైపు నుంచి మేకల ప్రశాంత్ బైక్‌పై వేగంగా వస్తూ పట్టణ శివారులో ఎదురుగా ఢీకొట్టాడు. దీంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడగా, వారిని దవాఖానకు తరలించారు. ఎస్సై ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

రాయపర్తిలో గడ్డివాము దగ్ధం

రాయపర్తి, జనవరి 2: మండలకేంద్రంలోని హైస్కూల్ రోడ్డులోని మేకల పద్మకు చెందిన గడ్డివాము గురువారం కాలిపోయింది. పద్మ తన పశువుల కోసం రూ. 35 వేలు వెచ్చించి గడ్డిని తీసుకొచ్చి వాముగా పేర్చుకుంది. ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. సిబ్బంది వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే కాలలిపోయినట్లు బాధితురాలు తెలిపారు.

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

ధర్మసాగర్, జనవరి 2 : అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో జరిగింది. ధర్మసాగర్ ఎస్సై నర్సింగరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎలుకుర్తికి చెందిన ఏలేంద్ర (55)కు స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన అంగడి ఉపేందర్‌తో 17 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. కాగా, భార్యాభర్తలు ఇంటి నిర్మాణం కోసం ఆధార్ హౌస్ ఫైనాన్స్ నుంచి రూ. 15లక్షలు రుణం తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో కొన్ని నెలల నుంచి నెలవారీ కిస్తీలు చెల్లించడం లేదు. దీంతో ఫైనాన్స్ వాళ్లు డబ్బులు కట్టాలని తరచూ అడుగుతున్నారు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన ఏలేంద్ర తన స్వగ్రామం ఎలుకుర్తికి వచ్చి ఇంటి వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధర్మసాగర్, జనవరి 2 : మండలంలోని క్యాతంపెల్లి గ్రామంలో మారపాక ఎల్లమ్మ (80) గురువారం మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే రాజయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగఢసంతాపని సానూభూతిని వ్యక్తం చేశారు. కాగా ధర్మసాగర్ మండల మాజీ ఎంపిపి కుర్సుపెల్లి భిక్షపతి ఆనారోగ్యంతో ఇంటి వద్ద ఉంటున్నారు. ఇతనిని పరామర్శించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూలో సమ్మేళనం పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 2 : కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం పోస్టర్లను వీసీ ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. 4న ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ మహిళా ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షాలు తెలిపారు. 2017 నుంచి 2024 వరకు బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొనవచ్చని చెప్పారు. వీసీ, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, కన్వీనర్ వైష్ణవి హాజరవుతారని తెలిపారు.

పింగిళి డిగ్రీ కాలేజీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల..

వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్)లో డిగ్రీ ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ సుహాసిని (ఎఫ్ఏసీ) తెలిపారు. పింగళి కాలేజీలో బీఏ, బీకాం, బీఎస్సీ, ప్రథమ సెమిస్టర్ ఫలితాలను గురువారం కేయూ వీసీ ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కట్ల రాజేందర్ విడుదల చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కంట్రోలర్స్ కొలిపాక శ్రీనివాస్, రాజిరెడ్డి, అకాడమీ అకాడమిక్ కో ఆర్డినేటర్ అరుణ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ సురేశ్‌బాబు పాల్గొన్నారు.

సాంకేతికతతో మరింత ముందుకు..

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

సీఎండీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇన్‌చార్జి డైరెక్టర్లు, ఉద్యోగులు

హనుమకొండ, జనవరి 2 : సాంకేతికతను అందిపుచ్చుకొని అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తున్నామని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. గురువారం నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ భవన్‌లో సీఎండీని పలువురు ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ టెక్నాలజీ మారిందని, ఇప్పటికే సాంకేతికంగా సంస్థలో అనేక మార్పులు తీసుకువచ్చామన్నారు. వినియోగదారులకు మరింత చేరువయ్యే దిశగా అడుగులు వేశామని, అందులో భాగంగా విద్యుత్ ప్రజావాణి, అధికారుల పొలంబాట, కస్టమర్ రిసెప్షన్ డెస్క్ తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఉద్యోగులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్ లాల్, తిరుపతిరెడ్డి, మధుసూదన్, సీవీవో జనార్దన్, సీఈలు, సీజీఎంలు అశోక్, బికంసింగ్, కేఎన్ గుట్ట పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు రత్నం, అర్జున్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన బీఆర్ఎస్‌వీ నాయకులు

తరిగొప్పుల, జనవరి 2 : జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం తరిగొప్పుల మండలం సోలీపురానికి చెందిన బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆమె స్వగృహంలో వారు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ నాయకులు దండెం రత్నం, చెవిటి అర్జున్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ మరింత బలపడి పూర్వ వైభవం వస్తుందన్నారు.

రమేశ్ కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

అటెండర్ కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, జనవరి 2 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న కన్నెబోయిన రమేశ్ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. గురువారం మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో రమేశ్ భార్య పిల్లల పేరు మీద పోస్టాఫీస్‌లో కేవీపీ బాండ్ ఫిక్స్‌డ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, వీరమల్ల బాబయ్య, తండా మల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, వెంకటనర్సయ్య, బైకాని వెంకటయ్య, కే శోభారాణి, ఎండీ షరీఫ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సింగరాజుపల్లిలో మృతుడి కుటుంబానికి నిత్యావసరాలు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

బాధితులకు నిత్యావసరాలు అందజేత

దేవరుప్పుల, జనవరి 2: సింగరాజుపల్లిలో బత్తిని సుమలత తండ్రి బత్తిని వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమెతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి గురువారం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థుల సమూహంలో ఎవరికి ఆపద వచ్చినా తామంతా అండగా ఉంటామని తెలిపారు. సుమలత కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు సరుకులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జోగు మహేందర్, నోముల సురేశ్, ఎర్రం మహేందర్, వారాల అనిల్, వారాల మహేందర్, మేడ ప్రసాద్, రచ్చ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు

డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా ఖజానా శాఖ అధికారి నర్సింహారెడ్డి

పెన్షనర్స్ నూతన డైరీ ఆవిష్కరణ

జనగామ చౌరస్తా, జనవరి 2 : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జనగామ శాఖ నూతన సంవత్సర డైరీని గురువారం జిల్లా ఖజానా శాఖ అధికారి పీ నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా అసోసియేషన్‌గా ఏర్పడడం స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఏటీవో కమల, ఎస్టీవో శ్రీనివాస్, కొడకండ్ల ఎస్టీవో శ్రీనివాస్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శరాబు వీరన్న, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోజు రామస్వామి, అంబ